# ఆసిఫాబాద్‌ను అగ్రస్థానంలో నిలుపుతా..

**కాంగ్రెస్ 70 ఏండ్లలో చేయనిది.. మేము పదేండ్లలో చేసి చూపించాం**

- పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తాం ● వాగులపై, వంతెనలు పూర్తి చేయిస్తాం
- నాకు అన్ని వర్గాల మద్దతు ఉంది ● ఇచ్చిన.. ఇవ్వని హామీలను నెరవేర్చాం..
- నియోజకవర్గంలో అన్ని వర్గాల మద్దతు ఉంది.. ● ఈ ఎన్నికల్లో విజయం సాధించి తీరుతాం
- 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి



'నమస్తే'తో మాట్లాడుతున్న కోవ లక్ష్మి

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ) : గిరిజన జిల్లా అయిన ఆసిఫాబాద్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలపడమే తన లక్ష్యమని జడ్పీ చైర్‌పర్సన్, నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో చేసిందేమీ లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం 70 ఏండ్లలో జరగని అభివృద్ధిని.. కేవలం పదేండ్లలో చేసి చూపించిందన్నారు. ఏ పల్లెకెళ్లినా మా సర్కారు చేపట్టిన సంక్షేమ పథకాలు, ప్రగతి గురించే చర్చించుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో తనకు అన్ని వర్గాల మద్దతు ఉందని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని స్పష్టం చేశారు.

**నమస్తే : ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోంది?**

**కోవ లక్ష్మి :** రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఇంటింటికీ ప్రచారం చేస్తున్నాం. కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తున్నారు. ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాల్లో ప్రచారం చేశాం. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుంది. ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు నాకు ఉన్నాయి.

**నమస్తే : కాంగ్రెస్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఎలా తిప్పికొడతారు?**

**కోవ లక్ష్మి :** కాంగ్రెస్ పాలన 70 ఏండ్లు సాగింది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలన పూర్తి చేసింది. కాంగ్రెస్ 70 ఏండ్లలో చేసిందేమిటి.. పదేండ్లలో బీఆర్ఎస్ చేసిందేమిటి.. అనేది ప్రజలు గమనిస్తున్నారు. పదేళ్లలో ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగింది. ప్రతి మారుమూల ప్రాంతంలోనూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తున్నది. ప్రతి ఇంటిలోనూ సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు ఉన్నారు. 70 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క అభివృద్ధి పనైనా ఉందా..? పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నాం.

**నమస్తే : పారిశ్రామిక అభివృద్ధికి ఎలాంటి హామీ ఇస్తున్నారు?**

**కోవ లక్ష్మి :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా సోమేశ్వర సిమెంట్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. సోమేశ్వర సిమెంట్ ఫ్యాక్టరీ గతంలో బాగా నడిచింది. కొన్ని కారణాల వల్ల మూతబడింది. దీనికి పునరుద్ధరన చేస్తాం. దీనితో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని కూడా ప్రారంభిస్తాం. దీనికి సంబంధించి ఇప్పటికే స్థల సేకరణ పూర్తయ్యింది. దీనిని వీలైనంత త్వరగా పూర్తి చేస్తాం. దీని ద్వారా రైతులకు, నిరుద్యోగ యువతకు ఎంతో మేలు జరుగుతది.

**నమస్తే : ప్రజలకు ఇచ్చే హామీ ఏదైనా ఉందా?**

**కోవ లక్ష్మి :** అర్ధాంతరంగా నిలిచిపోయిన గుండి వంతెనను రీ ఎస్టిమేట్ చేసి పూర్తిచేస్తా. దీంతో పాటు లక్ష్మీపూర్, తుంపెల్లి, అనార్‌పల్లి వంతెనలను నిర్మిస్తా. అక్కడి గ్రామాల ప్రజల రవాణా బాధలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటా. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో పలు వాగులపై వంతెనలు నిర్మిస్తా. ప్రజలకు మెరుగైన రవాణా కల్పించేందుకు కృషి చేస్తా.

**నమస్తే : ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానని ఎలా అనుకుంటున్నారు?**

**కోవ లక్ష్మి :** ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ అధికారం చేపట్టినప్పటి నుంచి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతోపాటు ఇవ్వని హామీలను సైతం నెరవేర్చాం. ఇంటింటికీ ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయి.

కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలు బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నాయి. ఏ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందో ప్రజలకు తెలుసు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజలకు బీఆర్ఎస్‌పై ఉన్న నమ్మకం, ఆసిఫాబాద్ ప్రజలకు నాపై ఉన్న నమ్మకమే నన్ను గెలిపిస్తుంది.


**కలిసికట్టుగా కదిలి :** బెజ్జూర్ : సోమినిలో సభా స్థలికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే కోనప్ప


**గిరి బిడ్డల వీర తిలకం :** బెజ్జూర్ : ఎమ్మెల్యే కోనప్పకు తిలకం దిద్దుతున్న మహిళలు


**స్వాగతం :** కాసిపేట : సోమగూడెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

# బ్రహ్మరథం

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు జన నీరాజనం

- పది నియోజకవర్గాల్లో దూసుకుపోతున్న గులాబీ సైన్యం
- మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ.. ఇంటింటికీ తిరుగుతూ..
- ఇంకా బయటికి రాలేకపోతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు

మంచిర్యాల, నవంబర్ 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఉదయం లేచింది మొదలు పడుకునే వరకు ప్రజల్లోనే ఉంటూ దూసుకుపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరినీ కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. దీనికి తోడు ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మల్, భైంసాలో పర్యటించడం, 7వ తేదీన మందమర్రి, 8వ తేదీన బెల్లంపల్లి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ నియోజకవర్గాలకు రానుండడంతో ఉత్సాహం రెట్టింపయ్యింది. సభలను విజయవంతం చేయడంతోపాటు, ప్రచారాస్త్రంగా సీఎం 'ప్రజా ఆశీర్వాద సభ'లను అభ్యర్థులు వాడుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ దూకుడు ముందు ప్రతిపక్షాలు తెల్లముఖం వేస్తున్నాయి. మొన్ననే అభ్యర్థులను ప్రకటించినా.. అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేయలేక చతికిల పడుతున్నాయి. ప్రచారం చేసేందుకు బయటికొస్తే సొంత పార్టీలోని అసమ్మతివాదులు ఎక్కడ ఇబ్బంది పెడుతారో, ఎక్కడ అడ్డుపడుతారోననే భయంతో అభ్యర్థులు వణికిపోతున్నారు. టికెట్ ఆశించిన వారిని బుజ్జగించేందుకు, వారిని ప్రసన్నం చేసుకునేందుకు ముప్పుతిప్పలు పడుతున్నారు. ఈ పనులన్నీ అయి ప్రచారం మొదలు పెట్టేలోగా పుణ్యకాలం కాస్త పూర్తయ్యే ఛాన్స్‌లే ఎక్కువగా కనిపిస్తున్నాయి. వాళ్లు అన్ని సర్దుకొని బయటికి వచ్చేలోగా బీఆర్ఎస్ ఒక దఫా ప్రచారం పూర్తి చేసుకొని, రెండో రౌండ్ మొదలుపెట్టేలా ఉండడంతో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు నారాజ్ అవుతున్నారు.

### పది మంది రణక్షేత్రంలోనే..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది నియోజకవర్గాల్లో అభ్యర్థులు రోజూ ప్రచారంలోనే ఉంటున్నారు. అభ్యర్థులు ఆదివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమాలకు జన నీరాజనం పట్టారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న హమాలీవాడ, మహాలక్ష్మివాడ, సుందరయ్యనగర్, డాల్డ కంపెనీ ఏరియాల్లో ప్రచారం నిర్వహించారు. బోథ్ అభ్యర్థి అనిల్ జాదవ్ తలమడుగు మండలం రుయ్యాడి, తలమడుగు, ఇచ్చోడ మండలం ముక్రా(బీ) గ్రామాల్లో ప్రచారం చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య బెల్లంపల్లితోపాటు బెల్లంపల్లి రూరల్ ఏరియాల్లోని గ్రామాల్లో, తాండూర్ మండలంలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే-4లో ప్రచారం చేశారు. మందమర్రి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 300 మందిని పార్టీలో చేర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు మంచిర్యాల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో, యువనాయకుడు విజిత్ నస్పూర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున నిర్వహించిన చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగజ్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప ఆదివారం సంతలో ప్రచారం చేశారు. నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డి సోన్ మండలం, నిర్మల్ పట్టణంలోని ప్రలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి, పలు సమావేశాలు, చేరికల్లో పాల్గొన్నారు. ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి తానూర్ మండలంలోని పలు గ్రామాలు, ముథోల్‌లో ప్రచారం చేసి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ పెంబి మండలంలో ప్రచారం చేసి, పలువురు బీజేపీ నాయకులను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు.


**కోటపల్లి :** మల్లంపేటలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ మధూకర్, నాయకులు

**అవ్వా ఇదే కారు.. ఇదిగో మన సారు:** లోకేశ్వరం: ముథోల్ నియోజకవర్గం లోకేశ్వరంలో ప్రచారం నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ లోలం శ్యాంసుందర్





**విజయం మనదే..:** బెల్లంపల్లి : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి జయతార

**చేరికల జోష్ :** ముథోల్ : ముథోల్ మాజీ వైస్ ఎంపీపీకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి




**కలిసి కట్టుగా.. :** మంచిర్యాల టౌన్ : లక్ష్మీనగర్‌లో కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు


**చికెన్ కొడుతా.. ఓటడుగుతా:** ఆదిలాబాద్‌లో ప్రచారంలో భాగంగా చికెన్ కొడుతున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్


**కారు గుర్తుకే.. :** ఆసిఫాబాద్ : బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులతో కలిసి నినాదాలు చేస్తున్న కోవలక్ష్మి


**హుషారు :** సీసీసీ నస్పూర్ : పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ నాయకులు


సత్రంలో భోజనాలు చేస్తున్న ప్రజలు

# సామాజిక సేవే.. కోనప్ప ప్రాణం

## కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలు

- కార్మికుడి నుంచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం
- సిర్పూర్ దశ-దిశను మార్చిన సేవాతత్పరుడు
- నిత్యాన్నదానం ద్వారా రోజుకు 2 వేల మందికి భోజనం
- ప్రచారంలో దూసుకుపోతూ.. నాలుగోసారి బరిలో..

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 5(నమస్తే తెలంగాణ) : అర్ధాకలితో ఇంటికొస్తే కడుపునిండా అన్నం పెడతాడు. ఏ అర్ధరాత్రయినా ఆపదలో ఫోన్ చేస్తే క్షణం ఆలస్యం చేయకుండా సమస్య తీరుస్తాడు. నిరుద్యోగ యువతకు భోజన సౌకర్యం కల్పిస్తూ ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తారు. ఇప్పటివరకు దాదాపు 100 మందికి పైగా ఉద్యోగాలు సాధించారు. కళాశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం పెడతాడు. గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందిస్తారు. దాదాపు 1000 మంది పేదింటి ఆడబిడ్డలకు సామూహిక వివాహాలు జరిపించాడు. కాగజ్‌నగర్ కేంద్రంగా నిత్యాన్నదాన సత్రంలో రోజుకు 2వేల మందికి అన్నం పెట్టి ఆకలి తీరుస్తాడు. ఆయనే సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప. సిర్పూర్ ప్రజలకు ఆయనంటే భరోసా. అతనికి ప్రజలే అండా. ఇప్పటివరకు సిర్పూర్ నియోజకవర్గంలో మూడు సార్లు విజయం సాధించిన ఘనత ఏవరికీ లేదు. వచ్చే ఎన్నికల్లో నాలుగో సారి విజయం సాధించేందుకు ప్రచారంలో దూసుకెళ్తున్నాడు. రెండేండ్లుగా నిత్యాన్నదానం ద్వారా రోజుకు 2 వేల మందికి భోజనాలు పెడుతున్నారు. ఇలా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను జిల్లావాసులతోపాటు రాష్ట్ర ప్రజలందరి మన్ననలు పొందుతున్నాయి.


అన్నదాన సత్రంలో ప్రజలకు భోజనాలు వడ్డిస్తున్న కోనేరు కోనప్ప దంపతులు


కోనప్పను స్వాగతిస్తున్న మహిళలు

### కార్మికుడి నుంచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా..

కృష్ణవేణి-సూర్యనారాయణ దంపతుల కుమారుడైన కోనేరు కోనప్ప ఎస్పీఎంలో సాధారణ కార్మికుడిగా జీవితం ప్రారంభించారు. 1995లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటిసారి సిర్పూర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో ఓటమి చెందారు. 2014లో బీఎస్పీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత బీఆర్ఎస్‌లోనికి మారారు. 2018 లో జరిగిన ఎన్నికల్లో మూడోసారి ఘన విజయం సాధించారు. ప్రస్తుతం ఎమ్మెల్యేతోపాటు అధిష్టానం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి పదవి అప్పగించింది. ప్రస్తుతం మళ్లీ సిర్పూర్ బరిలో నాలుగోసారి నిలిచారు.


బీఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప